సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 2 | ఆగస్టు | 2024 | పేజీలు : 10



## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

6 లో




## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం రోజుగా నిర్వహణ

వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



వరంగల్ టౌన్, ఆగస్టు 01, మేజర్ న్యూస్: ఈ నెల 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిగతా 2లో..



## మహిళలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

నక్కల గుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 01, మేజర్ న్యూస్: మహిళలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా మహిళా ప్రజా ప్రతినిధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాళోజి విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు

పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

2 లో






6 లో

## ఇన్నర్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

అకాడమి చైర్మన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

6 లో



# కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు



కాశిబుగ్గ ఆగస్టు 01 మేజర్ న్యూస్ (సూర్య): కొండా దంపతులను నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు.గురువారం ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 32, 35,37వ డివిజన్ల కార్పొరేటర్లు పల్లం పద్మా రవి, సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొండా మురళీధర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి రేవంత్ రెడ్డి పరిపాలన చూసి పార్టీలోకి వస్తున్నారని.పార్టీలో చేరిన కార్పొరేటర్లు ఇక నుండి తమ కుటుంబ సభ్యులని ప్రజల సమస్యలపై వారు ఎప్పుడైనా తనను కలువవచ్చునన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు,గౌరవం ఉంటుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవనం ఇక్కడ కట్టడం సరైనది కాదని పక్కనే ఆయిల్ ట్యాంక్ లు ఉండడం వల్ల ప్రమాదం ఉందన్నారు.ఇదే విషయాన్ని తాను నాటి సీఎం కేసీఆర్ కు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.వరంగల్ నగర అభివృద్ధికి మరో రూ. 500 కోట్లు మొన్నటి బడ్జెట్లో మంత్రి కొండా సురేఖ పెట్టించారని అన్నారు.వరంగల్ తూర్పు లో పనిచేసే జర్నలిస్టులకు త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామన్నారు.తాను 45 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్నానని ఏనాడు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని పేదలకు సాయంచేయాలని తన తల్లిదండ్రులు తనకు చెప్పారన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని తనకున్న 12 ఎకరాల భూమి అమ్మి ఎన్నికలలో పోటీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, ఎండి అయూబ్,శంకర్ రెడ్డి, నారగోని స్వప్న మురళి,దాసరి రాజేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్,కూచన రవీందర్,జారతి రమేష్,పద్మ, రాజేష్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి



మొదటి పేజీ తరువాయి..

వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు, సీనియర్ శాసనసభా సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల, ఇతర మహిళలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి, మంత్రులు మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసన సభా వేదికగా ప్రతిపక్ష నేతలపై అధికార పక్షం హద్దు మీరి వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించకుండా స్థాయిని మరిచి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చాతకాక కాంగ్రెస్ ఇలా ప్రజల తరపున ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దాడులకు, కక్షపూరిత చర్యలకు, మాటలకు దిగుతుందన్నారు ప్రజల తరపున 6 గ్యారంటీలు, 13 హామీ, 420 మేనిఫెస్టో హామీల అమలుకు ప్రజల తరపున కొట్లాడుదామని, నిలదీస్తామన్నారు. సబితా ఇంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకే వర్తిస్తాయన్నారు. మహిళా ప్రజా ప్రతినిధులను అవమానపరిచేలా ఉన్న వ్యాఖ్యలను వెంటనే ఉపసహరించుకోవాలి, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అహంకారంతో ఉన్న కాంగ్రెస్కు రానున్న రోజుల్లో ఆడబిడ్డలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు నల్లా స్వరూపారాణి, సంకు నర్సింగ్, ఇమ్మడి రాజు లోహిత, సోదా కిరణ్, బోయినపల్లి రంజిత్ రావు, చెన్నం మధు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, సీనియర్ నాయకులు చాగంటి రమేష్, నయిామొద్దీన్, షఫీ, సదాంత్, గబ్బెట శ్రీనివాస్, బండి రజినీకాంత్, కేశబోయిన శ్రవణ్, రమేష్, అఫ్జల్, కమరున్నీసా, పరుశురాములు, ఖలీల్, మనోహర్, సరస్వతీ, జ్యోతి, విద్య, రజిత, మౌనిక, ప్రసన్న, పావని, ఇస్మాయిల్, శ్రీనివాస్, విజయ్, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, రమేష్, మహమూద్, లలిత, మహేందర్, తస్లీమ్, యాకుబ్, విద్యార్థి నాయకులు శరత్, మనోజ్, శ్రీకాంత్ చారి, రాకేష్ యాదవ్, వీరస్వామి, అనిల్, స్నేహిత్, సృజన్ , కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

శాంతి కుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం



-పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని , మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ఆశా వర్కర్, గ్రామ సంఘంలోని ఆఫీస్ బియరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్, కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్ర స్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం - పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా లో ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై ప్రణాళికలు రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. విసిలో జెడ్పీ సి ఈ ఓ రామి రెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ, ఎంపిడి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**-ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా**

**అధికారులు అవగాహన కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు1,మేజర్ న్యూస్ (సూర్య): తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని,ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా అధికారులు అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాటశాల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నా రన్నారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించేందుకు అంగన్ వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు



తెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు, అదే విధంగా మున్సిపల్ పరిధిలో మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, ఐ.సి.డి.ఎస్ అధికారులు,అంగన్ వాడీ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కాటారం, ఆగస్టు 01, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు 30 శాతం పి ఆర్ సి పెంపుపై కాటారం అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, గండ్ర సత్యనారాయణ చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి కళాకారులు మాట్లాడుతూ కళాకారులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నా పి ఆర్ సి తో కలుపుకొని జీతాలు రావడంతో కళాకారుల జీవితాల్లో వెలుగు నిండిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. పిఆర్సి పెంచేందుకు సహకరించిన మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓనపాకల కుమార్, ఆత్మకూరి మహేందర్, చీకట్ల శంకర్, సోదరి సురేందర్, సిగ్గం శిరీష, జాడి సుమలత, చిలుముల మధుబాబు, కమ్మల ప్రవీణ్ కుమార్, పులి రాధిక, గడ్డం నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

---



## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం మండల కమిటీ ఎన్నిక

కేసముద్రం,ఆగస్టు 1, మేజర్ న్యూస్ (సూర్య): విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు దూదికట్ల ప్రకాశాచార్యులు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మండల విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా అరేందుల ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శిగా గడ్డోజు యశ్వంత్ ఆచార్యులు,కోశాధికారిగా వరంగంటి రాఘవేంద్ర చారి, ఉపాధ్యక్షుడిగా బొమ్మనపల్లి రఘునాధ చార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం కార్యదర్శి గుండోజు వాసుదేవాచార్యులు, కోశాధికారి పత్తిపాక కుమారస్వామి, మండల విశ్వబ్రహ్మణ పురోహితులు కందాళం వాసుదేవాచార్యులు , బెజ్జం శరత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవ వేడుకలు

**- ఆటోలతో బస్టాండ్ నుండి చావడి వరకు భారీ ర్యాలీ**

**- ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల పొట్ట కొట్టారంటూ ఆవేదన**

**- రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్ కి ప్రతి నెల 10 వేల రూపాయలు ఇవ్వాలి**




కమలాపూర్ ఆగస్టు 01 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో జై హనుమాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను విస్మరించిందని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని పెట్టి ఆటో డ్రైవర్ల కుటుంబాల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోను రెంటుకు తీసుకొని నడుపుతున్న డ్రైవర్ల పరిస్థితి దీనంగా ఉందన్నారు. నెల నెలా ఈఎంఐలు కట్టలేని దుస్థితి నెలకొందని వాపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదుకున్న విధంగానే ఆటో డ్రైవర్లకు నెల నెలా పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూనూరి రవి, మౌటం లింగమూర్తి, అంకిల్ల సాంబయ్య, ఆవునూరి తిరుపతి, దుండ్రా రాజు, మేడిపల్లి సారంగం, పొన్నం సంపత్ గౌడ్, దాసరి ధనుంజయ్, కొయ్యడ బాబు, పోడేటి సర్వేశ్వర్, జనగాని బిక్షపతి గౌడ్, ముత్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,(మేజర్ న్యూస్); రైతు రుణమాఫీ లో భాగంగా మొదటి విడత లక్ష రూపాయలు, రెండో విడత లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు చేరడం తో పాటు రుణమాఫీ ఫలాలు ప్రతి రైతుకు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జిల్లాలో రుణ మాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ను 7569186567 ఏర్పాటు చేసామన్నారు. రుణమాఫీ పై



రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అధికారులు నివృత్తి పరుస్తూ, ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ రుణ మాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలుతో వడ్డీ కలిపి 2 లక్షల వరకు ప్రతి రైతు కుటుంబానికి రుణ మాఫీ జరుగు తుందన్నారు. రైతు కుటుంబం తీసుకున్న రుణంలో రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉంటే ఆ కుటుంబంలోని మహిళ పేరుపై తీసుకున్న రుణం రుణ మాఫీ నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కొందరికి రుణ మాఫీ కాకపోవడానికి అధికారులు పలు కారణాలను గుర్తించగా అందులో టు బి ప్రాసెస్ డ్, ఇన్వాలిడ్ ఆధార్, నో డేటా ఫౌండ్, ఆధార్ పేరు బ్యాంకులో ఖాతా పేరు వేరుగా ఉండటం, కుటుంబ సభ్యుల నిర్ధారణ, బ్యాంకులో సాంకేతికపరమైన సమస్యలు, రైతు మరణించి ఉంటే, ఆధార్ నెంబర్ తప్పుగా ఉండటం, సగమే రుణమాఫీ కావడం, పట్టా పాస్ బుక్కు లేనివారు వంటి పలు కారణాల చే కొందరికి రుణమాఫీ ఆగిపోవడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ పొందని వారు తమ ఆధార్ జిరాక్స్ , లోన్ అకౌంట్ పాస్ బుక్ ,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేనివారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. మీకు రేషన్ కార్డు లేనిచో వారి వద్దకు అధికారులు వచ్చి గ్రామ పంచాయతీలో గ్రామ కమిటీ ద్వారా కుటుంబ నిర్ధారణ చేశాక రుణమాఫీ అవుతుందన్నారు. ఈ ప్రాసెస్ మొత్తం కొద్ది



సమయం పడుతుందని పేర్కొన్నారు. మీ గ్రామానికి వచ్చే ముందు ప్రతి ఒక్కరికి ఇన్ఫర్మేషన్ ఇస్తారని, ప్రస్తుతం ఆధార్ కార్డులో, తీసుకున్న రుణ ఖాతాలో పేరులో తేడా వస్తే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించి సరి చేయించు కోవాలన్నారు. ఒక ఆధార్ నెంబరు పలు రుణ ఖాతాలలో నమోదు అయిన వారు బ్యాంక్ అధికారులను సంప్రదించి ఆధార్ కార్డును సవరించుకొని సంబంధిత దరఖాస్తును ఏఈఓ, మండల వ్యవసాయ అధికారులకు ఇవ్వవలసిందిగా రైతులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో బస్సు సౌకర్యం

జఫర్ గడ్, ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి చొరవతో తమ్మడపల్లి జి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో తమ్మడపల్లి (ఎ), గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా బస్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నా పలు కారణాలతో ఆర్టీసీ అధికారులు నిరాకరిస్తూ వచ్చారు. ఈ సమస్యను ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బస్ సౌకర్యం కల్పించారు. గురువారం తమ్మడపల్లి (ఎ) గ్రామనికి ఆర్టీసీ బస్సులు రాగా, గ్రామస్తులు బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిబ్బందికి స్వీట్లు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి తమ గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నా, గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం బస్సు సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామల ప్రజలు ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన బిక్షపతి,



మాజీ ఎంపీపీ సుదర్శన్, ఇల్లందుల శ్రీనివాస్, అన్నపు అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీ విజేతలకు

# బహుమతులు ప్రధానం

గణపురం ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య: టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ఆధ్వర్యంలో గురువారం శ్రీనారాయణ హైస్కూల్లో స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన టాటా విద్యార్థులకు బిల్డింగ్ ఇండియా ప్రతినిధి దేవేందర్ డైరెక్టర్ ఎన్.రవి, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ పాల్గొని విజేతలు పూజిత, యోగశ్రీ, సాయి రామ్, రిచిత, సాయి సహస్ర, వైష్ణవిలకు మెడల్స్ సర్టిఫికేట్లను అందజేశారు చేశారు.విజేతలను నిర్వాహకులు అభినందించి ఆశీర్వదించారు.

# జనగామలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు

## నేతలకు పోలీసులకు మధ్య తోపులాట

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1,(మేజర్ న్యూస్), జనగామ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి టిఆర్ఎస్ పార్టీ నేతల ప్రయత్నాన్ని స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. గురువారం జనగామ ప్రధాన కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు జనగాం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.





అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ ఈ కార్యక్రమంలో నిర్వహించారు. సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి లపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో అగౌరపరచడమే ఈ నిరసనలకు కారణం అన్నారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం ఉంటుందని అలాంటిది అసెంబ్లీ సాక్షిగా ఆడబిడ్డలు నమ్ముకుంటే ఆదమయితా అంటూ ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ వ్యాకరించడం పట్ల టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా నిరసన తెలిపింది. జనగామ జిల్లాలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపుమేరకే అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం




ఇనుగుర్తి, ఆగస్టు 01, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో గూడూరు డివిజన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం (గీతకార్మికుల) వారి అభివృద్ధి కొరకు ఇనుగుర్తి మండల కేంద్రంలో గీత కార్మికులతో కలిసి ఈత మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి,పోలీస్ సిబ్బంది బాలకృష్ణ,సుధాకర్, నరేష్, భాగ్యలక్ష్మి మరియు కల్లు గీతా కార్మిక సంఘం (సొసైటీ)అధ్యక్షులు ఉమ్మగాని మల్లయ్య పి ఎ సి యస్ చైర్మెన్ దీకొండ వెంకన్న కే జీ కే యస్ మండల ఉపాధ్యక్షులు గండు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ పక్కాగా జరపాలి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ పక్కగా జరపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇళ్ళలలో నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు, సురక్షిత మంచినీటి సరఫరా, అంటు వ్యాధులు నియంత్రణ చర్యలు, వన మహోత్సవం, యానిమల్ బర్త్ కేర్ యూనిట్ అందుబాటులోకి తేవడం తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, వైద్య, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, డిఆర్డీఏ, ఇరిగేషన్, ఎంపిడిఓలు, ఎంపీవో లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, పంచాయతి కార్యదర్శి, ఏఎన్ఎం ఆశా, మహిళా సంఘాలు, యువతతో టీములు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. మున్సిపల్ స్థాయిలో వార్డు ప్రత్యేక అధికారి, వార్డు అధికారి, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కౌన్సిలర్లుతో టీములు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.



రేపటి లోగా గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో టీములు ఏర్పాటు జాభితా అందచేయాలని తెలిపారు. కుక్కల వృద్ధి నియంత్రణ చర్యల్లో భాగంగా కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహణకు యానిమల్ భర్త్ కేర్ యూనిట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. కుక్కలు సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే చర్యలు చేపట్టి నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేపట్టాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటే అంశాలపై పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వ్రకృత్వ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జిల్లాకు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లులో నివాసం ఉండకుండా చూడాలని, వంగిన చెట్లు, వంగిన విద్యుత్ స్థంభాలు తొలగించాలని అలాగే తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా కేటాయించిన లక్ష్యం మేర అన్ని శాఖలు మొక్కలు నాటాలని అలాగే పంచాయతి, మున్సిపల్ స్థాయిలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. . పల్లె ప్రకృతి వనాలలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని పరిశుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవోలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో కార్యక్రమాలు పకడ్బందీ నిర్వహణకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని డిపిఓను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్,జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, ఇరిగేషన్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు మాదకద్రవ్యాల పై అవగాహన




ఖానాపూరం ఆగస్టు 01, సూర్య మేజర్ న్యూస్: అశోక్ నగర్ కేజీవీబీ పాఠశాల లో సీఐ దుగ్గొండి బి .రాజగోపాల్ ,మరియు స్థానిక ఎస్ఐ ప్రిన్సిపాల్ పి .మేనక ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, డయల్ 100, 1930 టోల్ ఫ్రీ నంబర్, పోక్సో చట్టాల పట్ల అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. విద్యార్థునిలకు సైబర్ నేరాలు ఈరోజులలో ఎక్కువ గా జరుగుతున్నాయి.కొత్త అ న్నోన్ నెంబర్నుండి ఫోన్ కాల్ చేస్తూ మి లోన్ ఇస్తా, అది ఇస్తాం ఇది ఇస్తాంని ఫోన్ కాల్స్ వస్తాయి. తెలియని వాళ్ళతో, మాట్లాడం మంచిది కాదు, అలాగే ఓటీపీ అడుగుతుంటారు. అలాంటి విషయాల పట్ల జాగ్రత్త గా ఉండాలి మి యెక్క తల్లిదండ్రులతో ఇలాంటి విషయాలు వారికి తెలియజేయాలి. విద్యార్థులు ఏక్కడ ఏమైనా మీకు సమస్యలు వస్తే వెంటనే 100 డయాలు చేయాలి అని విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యల గురుంచి అవగహన కల్పిచారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రఘుపతి, కేజివిబి పాఠశాల ప్రిన్సిపాల్ మేనక ఉపాధ్యాయనిలు విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు మర్రిపల్లిగూడెంలో మెడికల్ క్యాంప్



కమలాపూర్ ఆగస్టు 01 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామంలో నేడు మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు లో ప్రజలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జ్వరాలు రాకుండా ఉండాలంటే చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు.

# వర్గీకరణ విషయంలో ధర్మం గెలిచింది

## సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్



చెన్నారావుపేట ఆగస్టు 1 (సూర్య మేజర్ న్యూస్): ధర్మం గెలిచిందని యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నాడు 1994 ప్రకాశం జిల్లా నాగులపాడు మండలం ఈదుముడు గ్రామంలో ప్రారంభించిన ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రిజర్వేషన్ పోరాట సాధనకై నేటికి 30 సంవత్సరాల సందర్భంగా ఈ చరిత్రత్మకమైన విజయాన్ని సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల ధర్మసానం ద్వారా సంచలనమైన తీర్పు ఇవ్వడం ఉద్యమకారులకు ఎస్సీ వర్గీకరణ పై మాదిగ ఉప కులాలకు ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. దేశంలోనే వర్గీకరణ విషయంలో దళితులు అంటే తన సోదరులుగా భావించే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణను అసెంబ్లీలో అమలు చేయడం సంపూర్ణమైన మద్దతు రాష్ట్రం నుండి ప్రకటించడం మాదిగ ఉప కులాలకు ఏరాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేని పనిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళిత శాసనసభ్యులందరి సమక్షంలో ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు ఆమోదు తెలపడం సంతోషకరమైన విషయం అన్నారు.దీనికి యావత్తు దేశం ఎస్సీ,ఎస్టీ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు రుణపడి ఉంటామని ఉద్యోగ నియామకాల్లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం సంతోషకరమైన విషయమని కొనియాడారు.

# వెల్లంపల్లి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంప్

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి

పరకాల రూరల్ ఆగస్టు 1 మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులను తరిమికొట్టాలంటే గోరువెచ్చని నీరు తాగాలని ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. గురువారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో



మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ



ప్రజలు ఎవరైనా జ్వరం మరియు దగ్గు వస్తూ ఉంటే వారు ప్రభుత్వ డాక్టర్లను సంప్రదించి వాటికి సరైన మందులు వాడాలని వర్షాలు కొట్టడం వలన దోమలు కుట్టడం వలన వ్యాధులు వ్యాపిస్తాయని వాటి నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ రెడ్డి. హెచ్ ఎస్ లు అరుణ .సాంబయ్య. హెచ్ ఏ వెంకటేశ్వర శర్మ. ఏఎన్ఎం సులోచన.మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఏరియా ఆసుపత్రి పై కలెక్టర్ నజర్

### ఓపి సేవలు మరింత విస్తరించాలి

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు1.(మేజర్ న్యూస్): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ





సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసు కున్నారు. అలాగే ఓపీ సేవలకు సంబంధించిన ఔట్, ఇన్ పేషెంట్ వివరాలపై ఆరా తీశారు. ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలోని హెచ్ఐవి సెంటర్ ను పరిశీలించి, హెచ్ఐవి పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రక్త నిధి వార్డును తనిఖీ చేసి, రక్త నిల్వలు సరిపడా ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉండేలా చూసు కోవాలన్నారు. ఎంసీహెచ్ ఆసుపత్రిలో కూడా రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య శ్రీ వార్డును పర్యవేక్షించి, ప్రతీ రోజూ



వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని వారితో స్నేహ పూర్వకంగా మెలగాలని, మెరుగైన వైద్యం అందించి, పేద ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు.ఆసుపత్రిలో ఔషధాల కొరత లేకుండా, సరిపడా నిల్వలు ఉండేలా చూసు కోవాలన్నారు. జనరల్ వార్డులోని పేషెంట్ లను ఆప్యా యంగా పలకరించి, వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. వానాకాలం దృష్ట్యా ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి చెందిన పలు రికార్డులను తనిఖీ చేసి, ప్రజలకు డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వారికి విస్తృత స్థాయిలో ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఇంఛార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ కేశవనాథ్, హెచ్ఓడీలు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

### మైలారం గుట్టపై ఏర్పాట్ల పరిశీలన



గణపురం ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 3న రాష్ట్ర మంత్రుల జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం గణపురం మండలం, మైలారం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యం లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని పరిశుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. మంచినీరు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, ఆర్డీఓ మంగిలాల్, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి పాల వారోత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, ఆగస్టు 01, మేజర్ న్యూస్: శిశువుకు తల్లి పాలే రక్ష అని, తల్లి పాల వారోత్సవాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల గోడ ప్రతులను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్





ప్రకారం తల్లి పాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా జిల్లాలో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధి కారులు, ఐసీడీఎస్, మహిళ సంఘాల ద్వారా సంయుక్తంగా సమావేశం నిర్వ హించి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోని గ్రామాల వారిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ఆర్డీఓ కృష్ణవేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

కాజీపేట, ఆగస్టు 01, మేజర్ న్యూస్: కాజీపేట వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మా ణాన్ని, ప్లాన్ లను పరిశీలించి అధికారుల ను అడుగగా రైల్వే కి సంబంధించిన స్పాన్లు అమర్చుటకు అనుమతి లభించినట్లు తెలిపారు. స్పాన్లు ఫ్యాబ్రికేషన్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రైల్వే అధికారులు కూడా కలిసి త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుక రావాల్సిందిగా అధికారులను కోరారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్ అండ్ బి ఎస్ ఇ నాగేంద్రరావు తో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కేసముద్రం, ఆగస్టు 1, మేజర్ న్యూస్ (సూర్య): యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ జన్మదిన పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ ముజ్జు ఆధ్వర్యంలో గురువారం కిష్టాపురం లోని ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.దీంతో పాటు బర్త్ డే కేక్ కట్ చేసి సాయి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, ఎండి గౌస్, ఎండి నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



ఆత్మకూర్ ఆగస్టు 01 సూర్య న్యూస్ : ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గుడేపాడు జంక్షన్ లో న్యూ భగత్ సింగ్ ఆటో యూనియన్ టి ఏ డి యు అనుబంధ సంస్థ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతినెల పింఛన్లు అందించాలని కోరారు. మహిళలకు ఫ్రీ బస్ అందించడానికి మేము వ్యతిరేకం కాదని, ఈ క్రమంలో ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దుంకదువ్వ రాజయ్య ,రాజు, శ్రీనివాస్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

జఫర్ గడ్, ఆగస్టు1 మేజర్ న్యూస్ (సూర్య): ఎస్సీ వర్గీకరణ పై ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్న మాదిగ ఉపకులాల కు రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేసే అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమని ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మాదిగ జాతిలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు వర్గీకరణ మేలు చేస్తుందని ఆయన తెలిపారు.విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చేర్మెన్ మారపెల్లి ప్రభాకర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్, ఇల్లందల మొగిలి, తాటికాయల ఎల్లయ్య, తాటికాయల చేతన్, నాగరాజు, తాటికాయల యాకయ్య, తాటికాయల నర్సింగం తాటికాయల యాదగిరి, తాటికాయల నర్సింగం తాటికాయల సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## కోట కాల్వ మరమ్మతు పనులు ప్రారంభం

గణపురం ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య:గణప సముద్రం సరస్సు కోటకాల్వ మరమ్మతు పనులను గురువారం ప్రారంభించారు. కాలువ సరిగా లేకపోవడం పిచ్చి ముక్కలతో నిండి ఉండడంతో ఆయకట్టు రైతులకుసాగు నీరందకపోవడంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో ఈ పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి చోటే మియా నాయకులు కట్కూరి శ్రీనివాస్. దుగ్యాల నారాయణరావు లు తెలిపారు రైతుల వరి నాట్లు ముమ్మ రంగ సాగుతున్నాయని దీంతో రైతులకు సాగు నీరు అందడం లేదని ఆయకట్టు రైతుల సమస్యలకు ఎమ్మెల్యే స్పందించి ఈ పనులను మంజూరు



చేస్తానని హామీ ఇవ్వడంతో ముందస్తుగా చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రలోనే అతి ముఖ్యమైన పరిణామం

### ‘మాదిగల న్యాయపోరాటం గెలిచింది‘

### -జక్కి శ్రీకాంత్

### జాతీయ యువజన అవార్డు గ్రహీత

### వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు

వర్ధన్నపేట.ఆగస్టు 01(మేజర్ న్యూస్ సూర్య); సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై ఏడుగురు సభ్యులచే ఏర్పడిన న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎస్సీ



వర్గీకరణ అమలు చేయాలని తీర్పునివ్వడం యావత్తు మాదిగ కులం ఉప కులాలకు న్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం కూడా నేడు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పిన సందర్భంగా నేడు వర్ధన్నపేట మండల కేంద్రంలో వివిధ పార్టీల మరియు సంఘాల మాదిగ నాయకులు మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి ఎస్సీ లో ఉన్నటువంటి మాదిగ కులానికి ఉప కులాలకు రిజర్వేషన్ పరంగా అన్యాయం జరుగుతుందని గత 30 సంవత్సరాలుగా మాదిగలకు ఏబిసిడి వర్గీకరణ కావాలని పోరాటం చేయడం జరిగిందని నేడు ఆ పోరాటం ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని అన్నారు ప్రతి కులానికి రాజ్యాంగం ద్వారా ఏర్పడే రిజర్వేషన్లు భాగస్వామ్యం కావాలని దృశ్య ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి సమానమైన రిజర్వేషన్ కల్పించాలని చెప్పడం జరిగింది అందులో భాగంగానే నేడు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మస్థానం నేడు తీర్పు ఇవ్వడం సంతోషకరమని అన్నారు గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ అన్న కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు భవిష్యత్తులో హక్కులను సాధించిన మేము రాజ్యాధికార దిశగా ప్రయాణిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలకు సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రలోనే ఈరోజు దళిత వర్గాల్లో పండుగ రోజు అని



అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్లా సహదేవ్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కన్నర్ల మహేష్ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు దుబ్బ యాకయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి , ఎమ్మార్పీఎస్ నాయకులు వీరెల్లి శ్రీనివాస్, ఎర్ర శ్రీకాంత్, చింత బాబు, నందిపాక భాస్కర్, చింత ఆనందరాజు, బరిగల బాబ్రీలు, దుబ్బ ఎల్లయ్య, దుబ్బ అంజయ్య, బొక్కల భాస్కర్, డెక్క యాకయ్య, క్రాంతి కుమార్, చిన్న పెల్లి బాబు మాదిగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు

## శిశు,సంక్షేమ అభివృద్ధి అధికారిని.. హేమలత

ఏటూరునాగారం, ఆగస్టు 01,( మేజర్ న్యూస్ సూర్య ): మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 1 నుండి 7 వరకు ,మండలం లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించాలని సీడీపీవో హేమలత,సూపర్ వైజర్ లను అంగన్వాడీ వర్కర్ల ను ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సందర్భంగా హేమలత విలేకరులతో మాట్లాడుతూ,అమృతం కన్నా విలువైనది, అమ్మపాలు..చంటి బిడ్డకు ఆరోగ్యం తో పాటు, పాలతో పోషణను అందించి,ఆరోగ్య సమాజాన్ని నిర్మించే ఉద్దేశ్యం తో, 'అంతరాలను తొలగించి,తల్లి పాల ప్రాముఖ్యత ను చాటుదాం ' అనే నినాదంతో తల్లి పాల వారోత్సవాలను నిర్ణయించుకుంటున్నాము. కాగా జిల్లాలో అన్ని స్థాయిలో ముర్రుపాల ప్రాముఖ్యత,బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు,కేవలం తల్లి పాలనే అందించడం,6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు బిడ్డకు అందించే, అదనపు ఆహారం పై,అవగాహన కల్పించడం పైన పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రం లోని కార్యాలయ పరిధిలోని,బెస్తవాడ -1 అంగన్వాడీ కేంద్రంలో గురువారం ,లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో మండల సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిని హేమలత పాల్గొన్నారు. లబ్ధిదారులతో కూడా మాట్లాడుతూ,తల్లి పాలు ఇవ్వడం వలన,తల్లికి కలిగే



ప్రయోజనాలు,ప్రసవం తర్వాత, రక్త స్రావం అగుతుందని,ప్రసవం తర్వాత రక్త హీనత నుండి కాపాడుతుందని ,రొమ్ము క్యాన్సర్ ప్రమాదం నుండి కాపాడుకోవచ్చని లబ్ధిదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుపరువైజర్లు,వర్కర్లు, ఆయాలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పలువురు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, ఆగస్టు1, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన గుగులోత్ పట్నాయక్ తండ్రి జామ్లా అనారోగ్యం తో మృతిచెందగా గురువారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహాన్ని సందర్శించి, మృతుని కుటుంబాన్ని ఓదార్చిన వారిలో సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ఉన్నారు.



## తండ్రి లేని అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

కన్నాయిగూడెం, ఆగస్టు01(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండలం మల్కపల్లి గ్రామంకు చెందిన పోదెం లక్ష్మయ్య గత నెల రోజుల క్రితం చనిపోయారు. లక్ష్మయ్యకు 10 సంవత్సరాల లోపు 5 గురు చిన్న పిల్లలు ఉన్నారు. ముప్పనపల్లి సహాయ నిధి టీం నుండి చిన్నపిల్లల కోసం దాతల సహాయం 5వేల రూపాయలు గురువారం రోజున వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు అబ్బు సతీష్,తిప్పనపల్లి విజయ్, రాజు,నామని రాజేష్, మురళి ,శివరాం, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి



## అనుమతులు లేని ప్రదేశాల్లో పార్కింగ్ చేయొద్దు

## రవాణా శాఖ అధికారి మొహమ్మద్ సందానీ

భూపాలపల్లి రూరల్ ఆగస్టు 01 మేజర్ న్యూస్ సూర్య:ప్రమాదాల నివారణకు వాహన దారులు, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని తెలిపారు. గురువారం భూపాలపల్లి సి.ఐ నరేష్ తో కలిసి ఆర్టీఓ కార్యాలయంలో రహదారి నియమాలు పాటించుట, ప్రమాదాల నివారణ, వాహన దారులు పాటించాల్సిన నియమ, నిబంధనలపై లారీ ఓనర్ అసోసియేషన్, లారీ డ్రైవర్లతో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఓ మొహమ్మద్ సందాని మాట్లాడుతూ లారీ డ్రైవర్లు, ఓనర్లు రహదారి భద్రతా నియమాలను పాటించాలని అన్నారు. రహదారి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓవర్ స్పీడ్ , ఓవర్ టేక్ చేయడం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం నేరమని తెలిపారు. అనుమతి లేని ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేయడం నిషేధమని, అలాంటి సంఘటనల వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. సకాలంలో వాహన పన్నులు చెల్లించాలని, అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని డి.టి.ఓ సందాని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీనివాస్, కాకతీయ లారి ఓనర్స్ ,డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

చెన్నారావుపేట ఆగస్టు 1 (సూర్య మేజర్ న్యూస్): మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పిఆర్టీయు టిఎస్ మండల అధ్యక్షులు పూజారి సురేందర్ గౌడ్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్నలు కోరారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మా ట్లాడారు. నేడు శుక్రవారం ఎల్బీ స్టేడియం హైదరాబాద్ లో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదోన్నతి పొందిన 30 వేల మంది ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించనున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పై ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకో నున్న నేపథ్యంలో ఈ సమావేశంలోనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 11 సంవత్సరాలు గడుస్తున్న కనీసం బదిలీలు, పదోన్నతులు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ప్రభు త్వం జోక్యం చేసుకొని కోర్టు కేసులు పరిష్కరించి తక్షణమే బదిలీలు పదోన్నతులు జరిగేలా కృషి చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యా యులకు జీతాలు సకాలంలో రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, సర్వీసు రూల్స్ ను తక్షణమే అమలు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పెన్షన్ ను పునరుద్ధరించాలని, పెండింగ్ డి ఎ లను సత్వరమే ప్రకటించి మెరుగైన పిఆర్సీ ప్రకటిం చాలని, బిఎడ్ విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎంలుగా పదోన్నతి అవకాశం కల్పించాలని , కస్తూరిబా, సర్వ శిక్ష అభియాన్ నందు పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.

## పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి సహాయం



భీమదేవరపల్లి ఆగస్టు 01మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి గ్రామం లోని సురుగురు పెద్ద మల్లయ్య మరణించగా ఆయన కుటుంబానికి పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగినది ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల పెళ్లి సదానందం గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డబ్బా శంకర్ ఆదరి రవి మాచర్ల సదానందం గౌడ్ చాగంటి వెంకటేశ్వర్లు గుడి కందుల రాజు మాచర్ల కుమారస్వామి గౌడ్ బొల్లంపల్లి కుమారస్వామి నల్లగొండ సదానందం ఎలుక పెళ్లి ఆనంద్ పోలు అశోక్ డిసి లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో మాదిగ, ఉపకులాలకు మేలు



జఫర్ గడ్, ఆగస్టు 1 మేజర్ న్యూస్ (సూర్య): ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమిస్తూ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాదిగ, ఉపకులాలకు మేలు జరుగుతుందని సి కార్పొరేషన్ డిపార్ట్మెంట్ జనగామ జిల్లా కన్వీనర్ శరత్ బాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు రాష్ట్రప్రభుత్వాలకు అధికారాలు ఇస్తూ తీర్పు ఇచ్చిన సందర్భంగా హైదరాబాదులోని గాంధీ భవన్ లో ఎస్సీ కార్పొరేషన్ జనగాం జిల్లా కన్వీనర్ డా.తాటికాయల శరత్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తో కలిసి టపాసులు కలుస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మాదిగలు సుదీర్ఘ పోరాట ఫలితం గత కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్సింగ్ నేతృత్వంలో సోనియా గాంధీ, ఉషారాణి కమిషనర్ వర్గీకరణపై నివేదిక తయారు చేసినారు అట్టి నివేదిక ఆధారంగా నేడు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. దీన్ని ఏదో మేము చేసినం అని కొన్ని కొన్ని రాజకీయ పార్టీలు వాళ్ళే చేసినట్టుగా గొప్పలు చెప్పుకుంటునారు. కానీ గణత అంత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెసు ఎస్సీ డిపార్టుమెంటు ఆధ్వర్యములో గ్రామ ఎస్సీ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ శరత్ బాబు సంబరాలను నిర్వహిస్తామని తెలిపారు.